


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 19-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 20 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888











# వన్ అండ్ ఓన్లీ బ్రేవ్

# లీడర్ కేటీఆర్

- అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ ప్రజల్లో లేరనేవారు అవివేకులు.
- కేటీఆర్ ప్రజల్లో లేడనేవారు ఆ సమయంలో ఎవ్వరు లేరు!
- రాజకీయాల కోసం మానవత్వం మర్చిపోవద్దు.
- అబద్దాలు ప్రచారం చేసి అబాసు పాలుకావొద్దు!
- కరోనా కష్ట కాలాన్ని మించిన ఉప ద్రవం మరొకటి లేదు.
- బీఆర్ఎస్ ఎప్పుడూ తెలంగాణ గుండె చప్పుడే!
- కరోనా కాలంలో ప్రజల్లో వున్నది బీఆర్ఎస్ నేతలే!
- రెడ్ జోన్ లో తిరుగుతూ ప్రజలకు ధైర్యం చెప్పింది కేటీఆర్.
- ప్రాణాలను కూడా లెక్క చేయని నాయకుడు కేటీఆర్.
- కరోనా తర్వాత వరదలొస్తే ఆదుకున్నది బీఆర్ఎస్.
- అటు కరోనా భయం, ఇటు వరద కష్టంలో కలియ తిరిగింది కేటీఆర్.
- ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసింది బీఆర్ఎస్ నాయకులే.
- ఆ సమయం లో ఏ ఇతర పార్టీ నాయకులు బైటకు రాలేదు రూపాయి పేదలకు సాయం చేయలేదు.
- కోట్ల రూపాయలు ఖర్చు చేసి సాయం చేసింది బీఆర్ఎస్ నాయకులే.

**•చరిత్రను ఎవ్వరూ మార్చలేరు..ప్రజలను ఏమార్చలేరు.**


11,12లో



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



ఆదివారం 19-04-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 20 రూ॥ 6.00

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “21 మైలు రాళ్లు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **“22 వ వసంతం”** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## “నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



▸▸ఎండి.జాఫర్ రిజ్వి కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజనను భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చిన కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ రిజ్వి జాఫర్ తీవ్రంగా ఖండించారు.ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దీర్ఘకాల ప్రజా ఉద్యమం,త్యాగాలు కారణమనిగుర్తుచేశారు.అలాంటి చారిత్రక ప్రక్రియను దేశ విభజనతో పోల్చడం సరైంది కాదని స్పష్టం చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఇలాంటి వ్యాఖ్యలపై స్పందించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ప్రజల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని,అలాంటి సందర్భాల్లో మౌనం అనర్థమని పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల గౌరవాన్ని కాపాడే బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందని పేర్కొన్న ఆయన, బీజేపీ నాయకత్వం ఈ అంశంపై స్పష్టమైన వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేశారు.

# జి.జి.ఆర్ పల్లిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి:



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండలంలోని జి.జి.ఆర్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నాయకుడు, మాజీ సర్పంచ్ తుత్తురు రమేష్ మాట్లాడుతూ గతంలో కే.సీ.ఆర్ ప్రభుత్వం గురిజాల పి.ఎ.సి.ఎస్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు సహాయం చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గురిజాల సొసైటీ పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి, మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, మండల నాయకులు కత్తుల కుమారస్వామి, అన్న రాజమల్లు, అల్లి రవి, వార్డు సభ్యుడు దగ్గుల లింగన్న, యాదవ సంఘం అధ్యక్షుడు తుత్తురు సాంబయ్య, మిట్టపల్లి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కత్తుల వెంకటేశ్వర్లు, శీలం కట్టయ్య, బానోత్ జై కుమార్, తుత్తురు గోపాల్, మూలం ఐలయ్య, పురాణి నర్సయ్య, కర్జల కుమారస్వామి, గాలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సదస్సును విజయవంతం చేయండి

## TPTFజమ్మికుంట అధ్యక్షులు కొండపాక తిరుపతి



**జమ్మికుంట, నేటిధాత్రి:** టిపిటిఎఫ్ (TPTF) తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని జమ్మికుంట TPTF అధ్యక్షులు శ్రీ తిరుపతి గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కేద్రములో కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు.ఈ సదస్సు 2026 ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

“సమరశీలతత్వాన్ని చాటుకుందాం – – విద్యా సమానత్వం సాధిద్దాం” అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందని తెలిపారు. విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు

నిరంతరం పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని, “కామన్ స్కూల్ విధానం” అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కుల సాధన కోసం సమగ్ర ఉద్యమాన్ని నిర్మించడమే టిపిటిఎఫ్ లక్ష్యమని తెలిపారు.ఈ రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్ హాజరుకానున్నారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం పాల్గొననున్నారు. జాతీయ విద్యా విధానం, సామాజిక న్యాయం పై ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణలో విద్యా అసమానతలపై ప్రొఫెసర్ కాసిం, అంతర్జాతీయ రాజకీయాలపై శ్రీనివాస్ తదితరులు ప్రసంగించనున్నారు.ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండపాక తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ జమ్మికుంట మండల జనరల్ సెక్రటరీ పాక కుమారస్వామి,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన బి జోన్ రజక సంఘం...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్ పర్సన్ గోడిశెల సంధ్యారాణి బిరాజా రమేష్, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత – శ్రీనివాస్, బిఆర్ఎస్, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ల 22 మంది కౌన్సిలర్లను రామకృష్ణాపూర్ పట్టణ బి జోన్ రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. బీజోన్ రజక సంఘం



అధ్యక్షులు నడిగోట తిరుపతి ఆధ్వర్యంలో పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లు మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి రజక సంఘం నాయకులు సన్మానించడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మునిసిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. అన్ని కుల సంఘాలను కలుపుకొని ముందుకెళ్తామని మునిసిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్, రామిడి కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,సంఘం గౌరవాధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, ఎస్ ఆర్ కె పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, రజక సంఘం సభ్యులు పున్నం, కంచర్ల శ్రీనివాస్, మల్లయ్య, రాంబాబు, నాగరాజు, రాజేశ్వరి, బిఆర్ఎస్, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పచ్చని చిగురులు ప్రకృతికి వెలుగులు

▸▸పూల అందాలతో మరింత అలంకారం



**పరకాల, నేటిధాత్రి:** వేసవి ప్రారంభంతోనే ప్రకృతి మళ్లీ వచ్చని వర్ణాలతో కళకళలాడుతోంది.పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు కొత్తగా చిగురించడం ప్రారంభించడంతో పరిసరాలు ఆహ్లాదకరంగా మారాయి.ఎండ తీవ్రత పెరుగుతున్న ఈ కాలంలో చెట్లపై వెలసిన పసిడి-పచ్చని ఆకులు ప్రకృతికి ప్రత్యేక ఆకర్షణను తీసుకొస్తున్నాయి.ఉదయం,సాయంత్రం వేళల్లో ప్రజలు బయటకు వచ్చి ఈ సహజ సోయగాలను ఆస్వాదిస్తున్నారు.

ముఖ్యంగా రోడ్ల వెంట చిగురించిన



చెట్లు పర్యావరణానికి శోభను చేకూరుస్తున్నాయి.

పక్షుల కిలకిలారావాలు,తేలికపాటి గాలులు కలిసిన ఈ దృశ్యం మరింత మనోహరంగా మారుతోంది.ఇదిలా ఉండగా,రంగురంగుల పూలతో రోడ్లకు ఇరువైపులా పువ్వుల అందాలు విరబూస్తూ ప్రయాణికుల కనులకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.పూల సువాసనలు, పచ్చని చెట్ల మధ్య కలిసిన ఈ వాతావరణం ప్రకృతిని మరింత సుందరంగా మార్చుతోంది.

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా చిగురించిన చెట్లు పల్లె అందాన్ని మరింత పెంచుతున్నాయి.ఈ పచ్చదనం ప్రయాణికులకు చల్లని అనుభూతిని కలిగిస్తూ సహజ వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రకృతి అందాలను కాపాడుకోవాలంటే చెట్ల సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. వేసవిలో చెట్లకు తగినంత నీరు అందించడం,కొత్త మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని మరింత విస్తరించవచ్చని వారు పేర్కొన్నారు.

# ఇదేనండి చిట్యాల పోస్ట్ ఆఫీస్.



▸▸కనీసం బోర్డు లేని దుస్థితి.... ▸▸12 దాటిన పోస్టుమాస్టర్ రాడు. పోస్ట్ ఆఫీస్ లో లభించే సేవలు ఎవరు చెప్పారు.... ▸▸కిందిస్థాయి సిబ్బంది అడుగుతే నిర్లక్ష్యపు సమాధానం నిర్లక్ష్యపు సమాధానాలు....



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయము బోర్డు లేకుండా ఒక అద్దె ఇంట్లో గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న కనీసం బోర్డు పెడదామన్న ఆలోచన అధికారులకు రావడం లేదంటే ఇక్కడ లభించే సేవలు అలాగే ఉంటాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు, 12 దాటినా కూడా పోస్టుమాస్టర్ రాకపోవడంతో వివిధ రకాల పనుల కోసం వచ్చిన కస్టమర్లు వెనుదిరిగి పోవలసిన పరిస్థితి వస్తుంది . పోస్ట్మాస్టర్ వస్తాడు అని కిందిస్థాయి సిబ్బందిని అడిగితే ఈరోజు రాడు అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ దాటవేస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా పోస్టల్ అధికారులు పోస్ట్ ఆఫీసులో ప్రభుత్వపరంగా ఉన్న సేవలను ప్రజలకు వివరించాలని వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన స్కీములను వివరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు, పోస్ట్ ఆఫీస్ లో పెట్టుబడి పెడితే నమ్మకంతో ఉంటుందని కుటుంబానికి ఆదాయం వస్తుందని ప్రభుత్వం భరోసా కల్పిస్తున్న నేపథ్యంలో ఇక్కడ మాత్రం అధికారులు ప్రభుత్వ స్కీములకు సంబంధించిన ఏ సమాచారాన్ని తెలపడం లేదు కనీసం ఇక్కడ లభించే సేవలను కూడా ఓ చార్ట్ రూపంలో చూపించాలని, ఎన్నో రకాల స్కీములకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, పిల్లలకు సంబంధించిన,, సీనియర్ సిటిజన్ కు సంబంధించిన, కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యన మహిళల కోసం మహిళ సమ్మాన్ సర్టిఫికెట్ స్కీం తీసుకువచ్చిందని దానితో మహిళలు రెండు సంవత్సరాలు కట్టుకుంటే అధిక వడ్డీతో లాభం పొందుతారని ప్రచారం చేస్తున్న ఇక్కడ మాత్రం అటువంటి ఎన్నో రకాల స్కీములు తెలవక మహిళల నష్టపోతున్నారని ఇప్పటికైనా అధికారులు పోస్ట్ ఆఫీసులో లభించే అన్ని రకాల స్కీములకు సంబంధించిన అవగాహన కలిగించాలని మండల ప్రజలు కోరుతున్నారు, అలాగే పార్సిల్ కోసం, ఆర్డి డిపాజిట్ ల కోసం, ఇన్సూరెన్స్ ల కోసం, స్పీడ్ పోస్ట్ కోసం వస్తే పోస్టల్ అధికారి టైం ఉండకపోవడంతో వెను తిరిగిపోవాల్సిన పరిస్థితి మరియు పరకాల వంటి దూర ప్రాంతాలకు పోయి చేయించుకోవలసిన పరిస్థితి వస్తుందని ప్రజల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చిట్యాల పోస్ట్ ఆఫీస్ లో ఉన్న అధికారులు టైం ప్రకారం వచ్చేటట్లు చూడాలని ఇక్కడ లభించే సేవలను ప్రజలకు వివరించాలని ఆఫీసుకు బోర్డు లేకపోవడంతో పోస్ట్ ఆఫీస్ అని తెలవక చాలామంది ఇబ్బంది పడుతున్నారని వెంటనే బోర్డు ఏర్పాటు చేసి ఇక్కడ లభించే సేవలను గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని మండల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు, లేనియెడల జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# టేకుమట్ల టు భూపాలపల్లి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

▸▸ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు వినతి పత్రం ఇచ్చిన మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజల జిల్లా కేంద్రానికి పోవాలంటే ఇబ్బందికరంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తక్షణమే డి ఎం తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్నారు చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐ సి డి ఎస్ ఆఫీస్ ఉందని తక్షణమే ఉపయోగం లోకి తేవాలని గతంలో ఇక్కడే అంగన్వాడి కార్యకర్తల ఆయా కార్యకర్తల మీటింగ్లు సమావేశాలు జరిగేవని ఈ ఆఫీసును జిల్లా కేంద్రానికితరలించడం వలన అంగన్వాడీ కార్యకర్తలు ఆయా కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే ఇక్కడికి తరలించాలని ఆయన దృష్టికి తీసుకుపోగా తరలిస్తానని చెప్పేసి హామీ ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే కి పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

# తెలంగాణపై విషం చిమ్మితే చూస్తూ ఊరుకోం...

▸▸మంచిర్యాల డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి..... ▸▸బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..... ▸▸పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, వోడ్నాల శ్రీనివాస్..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ ఏర్పాటుపై బిజెపి ఎంపీలు విషం చిమ్మితే చూస్తూ ఊరుకోబోమని మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి హెచ్చరించారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, వోడ్నాల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శనివారం క్యాతనపల్లి



మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ గార్డెన్ కమాన్ వద్ద రాస్తారోకో చేసి, బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మని కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, వోడ్నాల శ్రీనివాస్ లతో కలిసి జిల్లా డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, తెలంగాణ ఏర్పాటు ఇండియా పాకిస్తాన్ విభజన లాగా జరిగిందని అవహేళనగా మాట్లాడడం అవివేకం అని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరూ స్వరాష్ట్రం కోసం పోరాడి ప్రాణ బలిదానాలకు సిద్ధపడి తెలంగాణ తీసుకొచ్చుకుంటే బిజెపి ఎంపీలు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. లోక్ సభలో ఇంత జరుగుతున్న బిజెపి తెలంగాణ ఎంపీలు, మంత్రులు నిలదీయకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపతి రాజయ్య, జంగం కళ, జిల్లా కార్యదర్శి గోపతి భానేష్, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, నాయకులు సుధాకర్, పనాస రాజయ్య, లక్ష్మారెడ్డి, ప్రేమ్ సాగర్ ,రామ్ సాయి, లచ్చులు, నాయకురాళ్ళు పుష్ప, సృజన , పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాడి గేదెల పథకం దరఖాస్తు గడువు పొడగింపు

▸▸ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇందిరా



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఎస్సీ యాక్షన్ ప్లాన్ లో భాగంగా (2) పాడి గేదెల పథకం కొరకు దరఖాస్తుల గడువు ఈనెల 23 వరకు పొడిగించబడింది. కావున అర్హులైన అభ్యర్థులు ఈనెల 23 లోగా తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని, జిల్లా స్థాయి లక్ష్యాల ప్రకారం లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది కావున అర్హత ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు ఈనెల 23 గడువు లోపు https://gobmms.cgg.gov.in సైట్ నందు దరఖాస్తు చేసుకుని అట్టి దరఖాస్తు ఫారంను సంబందిత మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇవ్వగలరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇ. ఇందిర ఒక ప్రకటనలు తెలిపారు

# తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి..ఒంటేరు చక్రి



**హన్మకొండ, నేటిధాత్రి:** తేజస్వి సూర్య కర్ణాటక ఎంపీ ఇటీవల తెలంగాణ ఆంధ్రా రాష్ట్రాల ఏర్పాటు ఇండియా పాకిస్తాన్ ల విభజన లాగ జరిగిందని అవివేకం తో మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని భారత రాష్ట్ర సమితి నాయకులు ఒంటేరు చక్రి హెచ్చరించారు.సుదీర్ఘ తెలంగాణ ఉద్యమ పోరాటాల ద్వారా ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం దేశ విభజనతో పోల్చడం తేజస్వి సూర్య అవివేకానికి నిదర్శనం అని దేశానికి ఒక స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధన అలాంటి ఒక గొప్ప పోరాటాల స్ఫూర్తిని చిన్నతం చేస్తూ మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి.పోరాట,ఉద్యమ స్ఫూర్తి లేని బీజేపీ నాయకులకు ఏం తెలుసు తెలంగాణా ప్రజల మనోభావాలు,బేషరతుగా తెలంగాణా ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాల్సిందే అని భారత రాష్ట్ర సమితి నాయకులు ఒంటేరు చక్రి హెచ్చరించారు.

# కవిత కొత్త పార్టీపై రైతులకు అవగాహన కార్యక్రమం



## 25న ఆవిర్భావ సభకు హాజరు కావాలని పిలుపు

**పరకాల, నేటిధాత్రి:** కల్వకుంట్ల కవిత స్థాపించనున్న కొత్త రాజకీయ పార్టీపై పరకాల పట్టణంలో గల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ సభ ఈ నెల 25న జరగనున్న నేపథ్యంలో రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ బొచ్చు రాజు మాట్లాడుతూ,రైతుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చే విధంగా కొత్త పార్టీ కార్యాచరణ ఉంటుందని తెలిపారు.ఆవిర్భావ సభకు ప్రతి రైతు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొడపాక సచిన్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

▸▸వి.భద్రయ్య స్టేషన్ ఫైర్ ఆఫీసర్.... ▸▸పెట్రోల్ బంకుల్లో అవగాహన కార్యక్రమం...



**పరకాల, నేటిధాత్రి:** అగ్నిప్రమాదంలో వీరమరణం పొందిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది స్మృతార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్‌లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వి.భద్రయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు,పోస్టర్లు పంపిణీ చేసి,అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.పాఠశాలలు, కార్యాలయాలు,వ్యాపార సంస్థలు,గ్రామీణ ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్,సదస్సులు నిర్వహిస్తూ విద్యుత్ భద్రత, ఎల్‌పీజీ వాడకం,గ్యాస్ లీకేజీ నివారణ,అగ్ని సమయంలో పాటించాల్సిన చర్యలపై సూచనలు ఇస్తున్నామని అగ్నిప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని భద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎఫ్.కృష్ణకుమార్, G. గణేష్ ఎఫ్ఎస్టి,ఎఫ్ఎఫ్ లు దిలీప్,రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు లు,ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా నడపరాదు

వనపర్తి టౌన్ ఎస్సై హరిప్రసాద్



**వనపర్తి, నేటిదాత్రి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం వనపర్తి టౌన్ ఎస్సై హరిప్రసాద్ ప్రైవేట్ స్కూల్, కళాశాలల బస్సుల డ్రైవర్లు విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. పిల్లలను సురక్షితంగా పాఠశాలలకు, గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ముఖ్య బాధ్యతని స్కూల్ బస్సులు ఆటోలు నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధిక వేగం ఓవర్‌లోడింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని. హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.జరిమానాల కంటే అవగాహన ముఖ్యమని జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే లక్ష్యం జరిమానాలు విధించడం కాదని, డ్రైవర్లలో బాధ్యతాభావం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని అవగాహన ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్సై అన్నారు.

# మహిళా విరోధి కాంగ్రెస్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి.

బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** చట్టసభల్లో నియోజకవర్గాల పెంపు మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన 131 వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకుని కుటిల బుద్ధి చూపెట్టిన కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా ఆ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నేతలు, ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ చట్టసభల్లో సీట్ల పెంపు పెంచిన సీట్లలో మహిళా రిజర్వేషన్ అమలుకి సంబంధించిన 131 వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ మహిళా విరోధి బుద్ధి మరోసారి చూపెట్టుకుంది, ఈ బిల్లు పాస్ అయి అమలు జరిగితే లోకసభలో దాదాపు 300 మంది మహిళలకు ప్రాతినిధ్యం దక్కేది అందులో సుమారు 70 మంది ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ప్రాతినిధ్యం దక్కేది దేశ వ్యాప్తంగా వేల సంఖ్యలో చట్ట సభల్లో మహిళలకు ప్రాతినిధ్యం దక్కేది, ఇలాంటి బిల్లును అడ్డుకుని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాళ్లు చెప్పే మహిళా సాధికారత మహిళలను మోసం చేయడం అని నిరూపించుకుంది. గతంలో కూడా ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లును కాంగ్రెస్ అడ్డుకుంది, దేశ ప్రయోజనాలకు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు, సిఏఏ జిఎస్టి అమలు బిల్లులను అడ్డుకున్న నీచ చరిత్ర కాంగ్రెస్ ది, రామ మందిర్ నిర్మాణాన్ని, పాకిస్థాన్ పై చర్యలను వ్యతిరేకించిన దౌర్భాగ్య చరిత్ర కాంగ్రెస్ ది. కాంగ్రెస్ మద్దతుతో అవసరం లేకుండానే ఎన్నో ముఖ్యమైన బిల్లులను ఆమోదించి అమలు చేస్తున్న ప్రభుత్వం మాది, మోదీ నాయకత్వంలో చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ కూడా త్వరలో అమలు చేసి తీరుతాం. బిల్లును అడ్డుకుని మహిళా విరోధి బుద్ధి చూపెట్టిన కాంగ్రెస్ ని మహిళా లోకం ముందు దోషిగా నిలబెడతామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ని మహిళలు రాజకీయంగా సమాధి చేయడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ జిల్లా నాయకుడు కూర సురేందర్ రెడ్డి మాజీ బీజేవై మండల అధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య బూతు అధ్యక్షులు సుబ్బక్క పల్లె సర్పంచ్ బొడ్డు రాజేందర్ కనిగంటి వెంకటేష్ శ్రీను రమేష్ దేశెట్టి రవీందర్ తదితరు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 33 శాతం రిజర్వేషన్లతో మహిళతో అభివృద్ధి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి.కుట్రపూరితంగా దానిని అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలను వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే ఇందిరాగాంధీ. సోనియా గాంధీ. ప్రియాంక.గాంధీలెన అని ఎలిమిటేషన్. సాకుతో ఎక్కడ మహిళలు చట్టసభలు అడుగుపెట్టే బీజేపీ క్రెడిట్ ఇస్తారు అన్న అక్కస్సుతో ఈ బిల్లు నిలిపియడం యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం అని తెలియజేస్తూ. భారత ప్రజాస్వామ్యంలో ఇది ఒక చీకటి రోజు అని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 33% రిజర్వేషన్ తో మహిళ నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే. కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి కుట్రపూరితంగా దాని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నారని సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల బిజెపి అధ్యక్షులు



వెన్నమనేనిశ్రీధర్ రావు. మహిళా .మోర్చా జిల్లా అధ్యక్షులు. అన్నపూర్ణ. జిల్లా మీడియా కన్వీనర్ .కాసుగంటి రాజు. మహిళా .మోర్చా మండల అధ్యక్షురాలు గుర్రం అనసూయ. కోడం భవిత. వేముల వైశాలి. దాసరి పూర్ణిమ. బిజెపి జనరల్ సెక్రెటరీ ఇటుక రాజు. కోస్ని వినయ్. అంతే శ్రీనివాస్. జిందం సంతోష్. కాళీ చరణ్. బొజ్జ తిరుపతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం.



▸▸రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం.... ▸▸జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ దివాకర టి.ఎస్.

**ములుగు, నేటిధాత్రి:** రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసా నియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ –టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్స లలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు.జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు అభినందన



**డెస్క్, నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి యువజనోత్సవంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో పాల్గొన్న వారు మొదటి మరియు ద్వితీయ బహుమతులను సాధించి కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విద్యార్థుల విద్యార్థులను ప్రశంసిస్తూ వారి కృషిని మెచ్చుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన రాధాబంగ్లావాసులు..



**పలమనేరు, నేటిధాత్రి:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని రాధాబంగ్లా వాసులు శనివారం పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డిని కలసి ఘనంగా సన్మానించారు. గత నెలలో రాధా బంగ్లా ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేను ఆలయ నిర్మాణానికి స్థలం కావాలని స్థానికులు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలోని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి స్థానికులకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. దీంతో రెండు సెంట్లు స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం అధికారులు కేటాయిస్తూ చర్యలు తీసుకున్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ రాధా బంగ్లా వాసులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతవాసులు జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు,రాఘవ తదితరులు పాల్గొన్నారు..

# మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభశీ.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పూ ర్మాని లింగారెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు ఇందులో మండలంలోని గ్రామాలకు సంబంధించిన అన్ని క్రికెట్ జట్లు క్రీడాకారులు పాల్గొంటారని. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భవిష్యత్తులో క్రీడలలో రాణిస్తున్న యువతకు చదువులో కానీ ఆరోగ్యపరంగా గాని. అలసట లేకుండా ఉత్సాహంగా ఉంటారని తెలియజేస్తూ మండల స్థాయి నుంచి యువ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని. ఇట్టి క్రీడలను గ్రామంలోని యువత వినియోగించుకోవాలని ఆటలలో రాణిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సందర్భంగా తెలియజేశారు. ఇట్టి మండల స్థాయి క్రికెట్ పోటీలలో మండలంలోని గ్రామాల క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మీరు సక్రమంగా పనులు చేయగలరా.. చేయలేరా...

▸▸అభివృద్ధి పనుల్లో పురోగతి ఏది.. ▸▸మాటలతో కాలాన్ని వృధా చేయడం తగదు... ▸▸నెల రోజుల్లోపే అభివృద్ధి పనులు మొదలవ్వాలి.. లేకుంటే చర్యలు తప్పవు... ▸▸అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఆగ్రహం...



**పలమనేరు, నేటిధాత్రి:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో మీరు కలసి సక్రమంగా పని చేయగలరా చేయలేరా అంటూ స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయించినప్పటికీ అధికారుల అలసత్వంతో పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఆయన శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మురుగునీరును శుద్ధి చేసే ఎస్టిపి ప్లాంట్ అంశంపై రోజులు గడుస్తున్న సమస్య కొలిక్కి రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో మున్సిపల్, రెవిన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపడం లేదని కాలయాపన చేయడం తప్పితే అడుగైన ముందుకు పడడం లేదని అసహనానికి గురయ్యారు. దాంతోపాటు సుమారు మూడు కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ మున్సిపల్ పరిధిలో రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేయడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. అభివృద్ధిలో ఏమాత్రం పురోగతి కనిపించడం లేదని సమయాన్ని వృధా చేయడం తప్పా ఏమాత్రం పనులు జరగడం లేదన్నారు. నెల రోజుల్లోపు అభివృద్ధి పనులన్ని ప్రారంభమయ్యేలా చూడాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరిష్కార మార్గాల వెంటనే పూర్తి చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇక కొన్ని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పోలీసులు సహకరించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఆర్డీవో భవాని,తహసిల్దార్ ఇన్బనాధన్, కమిషనర్ ఎన్వి రమణారెడ్డి, డి.ఎస్.పి డేగల ప్రభాకర్, గంగవరం రూరల్ సిఐ పరశురాముడు, టి.పి.ఎస్ ఇందిరా, మున్సిపల్ డిఈ మరియు ఏఈలు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవికి చంద్రమౌళి కి ఇవ్వాలి

మేకల దేవరాజ్



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవి నియామకంపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో, బొమ్మకంటి చంద్రమౌళి పేరును ప్రతిపాదిస్తూ మేకల దేవరాజ్ వినతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమౌళి గత 27 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్‌యూఐ,యూత్ కాంగ్రెస్,ఇందిరా కాంగ్రెస్ వంటి విభాగాల్లో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి సేవలందించినట్లు తెలిపారు. అనేక ప్రజా సమస్యలపై ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా పార్టీ తరపున చురుకుగా స్పందించిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బూత్ స్థాయిలో పనిచేస్తూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినట్లు తెలిపారు. పార్టీ మారేందుకు వచ్చినఅవకాశాలు,ప్రలోభాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి కొనసాగుతున్నారని,సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా చురుకైన పాత్ర పోషించినట్లు ఆయన వివరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ,సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారని,పార్టీ కోసం పనిచేసిన చంద్రమౌళికి పట్టణ అధ్యక్ష పదవి కేటాయిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని, అధిష్టానం ఈ విషయాన్ని పరిశీలించాలని మేకల దేవరాజ్ కోరారు.

# ఈ నెల 20 నుండి మార్కెట్ లో కొనుగోళ్ళు పున ప్రారంభం

▸▸మక్కజొన్నల కొనుగోలుకు కొత్త నిబంధనలు..గేట్ ఎంట్రీ తప్పనిసరి..... ▸▸సమయ పరిమితులు విధింపు:..... ▸▸నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్...



**నర్సంపేట, నేటిధాత్రి:** ఈ నెల 20 నుండి మార్కెట్ లో కొనుగోళ్ళు పున ప్రారంభం కానున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తెలిపారు. ఈ నేపథ్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 20వ తేదీ నుండి మక్కజొన్నలు సహా ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డులోకి అనుమతించే విధానంలో మార్పులు చేస్తున్నట్లు కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రకటించించారు. ఇకపై రైతులు, వ్యాపారస్తులు తమ ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తీసుకురాగానే గేటు వద్ద ఉన్న గేట్ ఎంట్రీ రిజిస్టర్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. నమోదు చేసిన తరువాత మాత్రమే యార్డులోకి ప్రవేశం కల్పించబడుతుందని తేల్చిచెప్పారు. అలాగే, మక్కజొన్నలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ మార్కెట్ కమిటీకి సహకరించాలని రైతులు, వ్యాపారస్తులను కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కోరారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



22,00,352 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**చేవెళ్ల, నేటిధాత్రి:** చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కాలే యాదయ్య కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఉపశమనంగా నిలస్తుందన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీపరిధికి చెందిన మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ. 22,00,352 లక్షల విలువైన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఆర్థిక భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. పేద కుటుంబాల పెళ్లి అవసరాలకు ప్రభుత్వం సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. కృష్ణయ్య, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి, మాజీ డిసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల్ పి. ఏ. సి. ఎస్ చెర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు యాదిరెడ్డి, క్రిష్ణ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు, రాంరెడ్డి, శంకర్, ప్రభాకర్, టేకులపల్లి శ్రీనివాస్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్.



**కల్వకుర్తి,నేటిధాత్రి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపాలిటీకి,సుభాష్ నగర్ చెందిన ఆర్యవైశ్య కారుపాకుల వరుణ్ తేజ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా శనివారం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం 5000/–అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం,ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్ ,దీ=ా పార్టీ మాజీ కౌన్సిలర్ సాదిక్,కనుక సత్యనారాయణ,షకీల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గుప్తా, పోల నరేష్, ఆకారం శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన సీఐ రంజిత్ రావు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలకేంద్రం లోని కూడలి వద్ద కీర్తిశేషులు బాసని కైలాసం, కనకలక్ష్మి, రమాదేవి జ్ఞాపకార్థం మాజీ ఎంపీపీ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు మెం బర్ బాసని చంద్రప్రకాష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు ఎస్సై జక్కుల పరమేశ్వర్ తో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ వారి తల్లిదండ్రుల, భార్య జ్ఞాపకా ర్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నా రు. మండల కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు చలి వేంద్రం దాహర్తి తీర్చడానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని ఉపయో గించుకుని దాహం తీర్చుకో వాలి కోరారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మం డలంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బాసని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వెంకటపతి, చంద్రమౌళి, సామల రవీందర్, బాసని వెంకటేశ్వర్లు, గడ్డం బాబు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు

▸▸ప్రజల అభిప్రాయమే ఫైనల్.... ▸▸అమీన్ పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు.. ▸▸అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము... ▸▸ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి....



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు శనివారం నాడు అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శు ద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



▸▸జన్మదిన సందర్భంగా రూ.5 వేల అందజేసిన యువ కాంగ్రెస్ నాయకుడు

**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన కూకట్ల కోమల (భర్త సాంబయ్య) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ తన జన్మదినోత్సవం సందర్భంగా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపురం, మల్లిపల్లి కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జి గోగుల ప్రకాష్ రెడ్డి, మల్లిపల్లి గ్రామ వార్డు సభ్యులు ఎరుకల పద్మ, గాజు శివాజీ, కుక్కమూడి రాజేందర్, మహ్మదాపురం గ్రామ వార్డు సభ్యుడు పాలడుగుల ప్రశాంత్, మల్లిపల్లి మాజీ సర్పంచ్ చాతరాశి నాగేందర్, నాయకులు భాషబోయిన సంజీవ, ఇట్టబోయిన ఐలయ్య, ఇనుముల రాము, ఆడెపు గోవర్ధన్, ఎలకంటి కుమారస్వామి, రాధారపు వనయ్య, చొప్పరి భాస్కర్, గాజు నాగరాజు, కుక్కమూడి రాజు, పొన్నాల మహిపాల్, అంబీరు శివాజీ, కన్నెబోయిన సురేష్, కుక్కమూడి చిరంజీవి, పాలడుగుల రాజుకుమార్, తలబోయిన సంపత్, కూకట్ల కట్టయ్య, గాజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ వారాంతపు సంత అభివృద్ధి దిశగా కీలక అడుగు పడింది.



సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంత ప్రాంగణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ శ్రీకారం చుట్టారు. సంత ప్రాంగణంలో జంగిల్ క్లియరింగ్, అంతర్గత రహదారుల నిర్మాణం, స్థల సమతలీకరణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతు ఏళ్ల తరబడి సమస్యలతో సతమతమవుతున్న సంతను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడియా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరు సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, గ్రామ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. సంత అభివృద్ధితో స్థానిక వ్యాపారాలకు ఊతం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేయాలి- వెలిచాల



**కరీంనగర్, నేటిధాత్రి:** ఈనెల 20వ తేదీ సోమవారం రోజున కాటారంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టులను సందర్శిస్తారని తెలిపారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గత బీఆర్ఎస్ పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టును కుప్ప కూల్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారనీ, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలకుల తప్పులను సరిదిద్దుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించిందనీ, ఇందులో భాగంగానే మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. ఆతర్వాత కాటారం మండలం నస్తురిపల్లి గ్రామంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి రైతు సోదరుల కోసం రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కరీంనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు కార్యకర్తలు అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాజేందర్ రావు కోరారు. రెండు వందల వాహనాల ద్వారా కార్యకర్తలు నాయకులను తరలించేందుకు సమాయత్తమవుతున్నట్లు రాజేందర్ రావు పేర్కొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి



▸▸జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి లో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్,అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో,లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు,కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని,మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు,బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని,సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని,రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని,వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి ధ్వజస్తంభ ఊరేగింపు లో భక్తులు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణంలో బ్రహ్మణ వాడలో శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ని కి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఊరేగింపు లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ కమిటీ అధ్యక్షులు పూరి పాండు తెలిపారు పూజ లో 2 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి బి రమాదేవి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ పాపిశెట్టి శ్రీనివాసులు వలకొండ జగదీష్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బండారు కృష్ణ కాగితాల లక్ష్మినారాయణ భక్తులు పాల్గొన్నారు సోమవారం నాడు ధ్వజ స్తంభ ప్రతిష్ట ఆలయంలోకి జేరిగే పూజలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీపాండు రంగ స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయకమిటీ అధ్యక్షుడు పూరి పాండు కోరారు

# చలో హైదరాబాద్..



▸▸సభను విజయవంతం చేయడానికి బయలుదేరిన ఉద్యమకారులు

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్ర స్థా యి ఉద్యమకారుల సదస్సు కు తెలంగాణ ఉద్యమకారు రాలు ఎమ్మెల్సీ విజయశాంతి హాజరవుతున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున బయలు దేరిన తెలంగాణ ఉద్యమకా రులు ఈ కార్యక్రమాన్ని మండల సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ ,ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్య మకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్,మండల అధ్యక్షు డు ఈమ్మడిశెట్టి రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం మేనిఫెస్టోలో పెట్టిన వి ధంగా హామీలను అమలు చే యాలని 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హానమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్దెమారి సురేష్,పల్లబోయిన సారయ్య జిల్లా యూత్ అధ్యక్షుడు కొమ్ముల శివ జిల్లా కోఆర్డినేట ర్ తుడుంవెంకటేష్ మండల యూత్ అధ్యక్షుడు ముంజల నాగరాజుగౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామ కృష్ణ మండల కోశాధికారి కానుగుల నాగరాజు చల్ల రాజిరెడ్డి శాయంపేట ఉద్యమకా కారుల పోరం గ్రామ అధ్యక్షుడు రంగు మహేందర్ మైలారం గ్రామ అధ్యక్షుడు జోగి రెడ్డి జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి మండల కార్యదర్శి ఎండి రాజు మహమ్మద్ నాయకులు వనం దేవరాజు అడప ప్రభాకర్ రహీం భాష ఎర్ర తిరుపతిరెడ్డి కోడిమాల సంతోష్ గాదే రాజేందర్ ఎండి ఉస్మాన్ దూదిపాల రాజిరెడ్డి తుమ్మ ప్రభాకర్ ఉప్పు రాజు జూపాక సారయ్య పాల్గొ న్నారు.

# మహిళ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అప్రజా స్వామీకం.



బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.

**చిట్యాల, నేటిధాత్రి:** పార్లమెంటులో ప్రవేశపెట్టినటువంటి మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం ప్రజాస్వామికమనీ బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు దానికి నిరసనగా ఈరోజు చిట్యాల మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చిత్రపటాలనులి పట్టుకుని నిరసన కార్యక్రమం ధర్నా చేయడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా చిత్రపటాలను తగులబెట్టే క్రమంలో పోలీసులు వచ్చి అడ్డుకోవడం జరిగిందని బుర్ర వెంకటేష్ గౌడ్, మండిపడ్డారు మహిళ రిజర్వేషన్ బిల్లు తీసుకురావడంలి చారిత్రాత్మకమైన నిర్ణయమని దశాబ్దాలుగా మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని దృఢ సంకల్పంతో ప్రధానమంత్రిలినరేంద్ర మోడీ సారాధ్యంలో బిల్లు ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అడ్డుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం వచ్చిన నాటిలి నుండి కూడా దేశాన్ని విచ్చిన్నం చేస్తూ దేశద్రోహులకు మద్దతు తెలుపుతూ ఒక దేశద్రోహు పార్టీగా మిగిలిపోయిందని అందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలు తిరస్కరిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా మహిళా సోదరీలి సోదరీమణులు ఏకమై కాంగ్రెస్ పార్టీని గద్దె దింపుతారని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పరిపక్వత చెంది మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని అన్నారు, కోకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు రావుల రాకేష్ మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్ గుండా సురేష్ కత్తుల ఐలయ్య రాయిని శ్రీనివాస్ చింతల రాజేందర్ గుండ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు

# జనవాణికి 47 వినతులు



**తిరుపతి, నేటిధాత్రి:** ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 47 వినతులు వచ్చాయి . ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీటిలో కార్పొరేషన్ కమిషనర్ కు సంబంధించి ఎనిమిది వినతులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పదిహేడు, డిప్యూటీ కమిషనర్ కు సంబంధించి నాలుగు, హెల్త్ ఆఫీసర్ కి సంబంధించి రెండు, ప్లానింగ్ కు సంబంధించి ఒక వినతి అందాయి. అలాగే రెవెన్యూ కు సంబంధించి నాలుగు, కలెక్టర్ కు ఒకటి, టీటీడీకి సంబంధించి మూడు, పోలీసు శాఖకు సంబంధించి, రెండు , డి ఎఫ్ ఓ కు సంబంధించి ఒకటి, డి ఎం హెచ్ ఓ కు సంబంధించి ఒకటి, స్విమ్స్ డైరెక్టర్ కు సంబంధించి ఒకటి, డిఈఓ సంబంధించి ఒకటి, సీఎం ఆర్ ఎఫ్ కు సంబంధించి ఒక వినతి పత్రం అందాయి. తిరుమలలో పార్కింగ్, ఓవర్ లోడ్ , పొల్యూషన్ పేరుతో తమ వాహనాల్ని సీజ్ చేయడంతో పాటు భారీగా ఫైన్ వేస్తున్నారని తిరుపతి, తిరుమల ట్యాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రతి నెలా మొదటి, మూడవ శనివారం జనవాణి నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రవి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, డీఈ రమణ, డిప్యూటీ తహసిల్దార్ రామచంద్రయ్య, ఎస్పిడిసిఎల్ ఎడి ఆంజనేయులు, ఏఈ ఉమాపతి, మాజీ కార్పొరేటర్ సీకే రేవతి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



**చిట్యాల, నేటిదాత్రి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని బస్టాండ్ కూడలిలోలినైన్ పాకలిలి గ్రామ సర్పంచ్‌లి భాస్కర్ యాదవ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది సర్పంచి మాట్లాడుతూలి చలివేంద్రం ఏర్పాటులి చేయడానికి ముఖ్యలి ఉద్దేశంలివేసవి కాల ఎండల తీవ్రతలి నేపథ్యంలోలిప్రజల దాహాన్ని తీర్చాలనే సంకల్పంతో ప్రజల దాహార్తినిలి తీర్చేందుకులి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామలి ఉపసర్పంచ్‌లి గడ్డి రాములులిగ్రామ వార్డు మెంబర్ సభ్యులు నూక రజితలివీరన్న, నా పాకలి గుడిలిచైర్మన్‌లి కట్టె కొల్ల మొండయ్యలిఅర్చకులు పెండలలి ప్రభాకరచార్యులు ,గ్రామ పంచాయితీ కార్యదర్శి విష్ణువర్ధన్,తొట్ల ఎర్రయ్య, రాయారాకుల రమేష్ నగునూరి వెంకటేశ్వర్లు నూక రాజు, గొర్రె అనిల్ యాదవ్, తొట్ల మల్లయ్య, కారోబార్ శంకర్, గ్రామ అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన తహసి ల్దార్



**రికార్డుల పరిశీలన,విద్యా ర్థులతో ముఖాముఖి**

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని మహాత్మా జ్యోతిబా పూలే ,కస్తూర్బాగాంధీ బాలి కల విద్యాలయాల్లో తహసీ ల్దార్ ప్రవీణ్ కుమార్ పలు పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు.ఎంజేపీ పాఠశాలను సందర్శనలో విద్యార్థులతో మాట్లాడారు. వారికి రోజూ అందు తున్న భోజనం నాణ్య త, మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలా గే, వంటగదిని పరిశీలించి, హాస్టల్‌లో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు.తర్వాత కేజీబీవీ బాలికల పాఠశాలను సంద ర్శించారు. అక్కడి పరిసరాల పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు మరియు మరుగు దొడ్లు సదుపాయాలను పరిశీ లించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులు, ఆరోగ్య సమ స్యల గురించి తెలుసుకున్నా రు. ఈకార్యక్రమంలో ఎం జె పి ప్రిన్సిపాల్ రేవతి, కేజీ బీవీ మమత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థాయిలను దాటి విమర్శలు హద్దులు దాటుతున్నాయి




**తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు – ఈశ్వర్ రెడ్డి .**

**తిరుపతి, నేటిధాత్రి:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందించి ఆగ్రహం వ్యక్తం చేయడం తప్పా అని అన్నారు. స్థాయిలను దాటి విమర్శలు హద్దులు దాటుతున్నాయని తెలుగుదేశం పార్టీ వాళ్లతో కలిసి తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యులకు సంబంధాలు కలిగి ఉన్నారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెప్పారని, అయితే పెద్దిరెడ్డితో సత్సంబంధాలు కలిగి ఉంటే కోట్ల రూపాయల ఫైన్ మైన్స్ కు సంబంధించి వేస్తారా అని ఈశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఇకనైనా విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కృషి చేయాలని విమర్శలు చేస్తే ఏమి సాధించలేము అని 2029లో అభివృద్ధి చేసిన వారికే ప్రజలు పట్టం కడతారని గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల ఖర్చు చేసి అభివృద్ధి ఎక్కడ చేశారో చూపించాలని అన్నారు. మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాత్ర లేకపోతే ఆరోగ్య సమస్యలు చెప్పి సుప్రీంకోర్టు వరకు వెళ్లి బెయిల్ తీసుకోవడం జరిగిందని, ఆరోగ్య సమస్యలు చెప్పకపోయి ఉంటే బెయిల్ వచ్చి ఉండేది కాదన్నారు. గిరి నాయుడు మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు సహాయం చేశాడని, అందుకు సంబంధించిన ప్రతిఫలాల వాటాలు వైసిపి ముఖ్య నాయకులు చేరాయని, చేసిన సహాయంపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు,ఈ విలేకరుల సమావేశంలో గణపతి నాయుడు, మునిశేఖర్,శ్రీధర్ నాయుడు,భాను తదితరులు పాల్గొన్నారు..

# సీఐటియు. ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షబందును విజయవంతం చేయండి.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మార్కండేయ భవనంలో పవర్ లూమ్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై న. పవర్లూమ్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోణం రమణ హాజరై మాట్లాడుతూ. ఈనెల .అనగా ఏప్రిల్ .20.వ .తేదీ సోమవారం .రోజున పాలిస్టర్ కూలి పెంచాలని.పవర్లూమ్స్ వార్పిన్స్. .వైశవి. కార్మికుల మరియు .ఆసాముల ఒక్కరోజు సమ్మె. విజయవంతం చేయాలని. సిరిసిల్లలోని .పాలిస్టర్. వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం ముందు జరిగే ఒక్కరోజు దీక్షను విజయవంతం చేయాలని తెలియజేస్తూ. అనంతరం. 20.వ. తారీకు సోమవారం రోజున .జరపతల పెట్టిన ఒక్కరోజు పాలిస్టర్ వస్త్రా పరిశ్రమ .బందును దీక్ష కార్యక్రమాలను విజయవంతం కొరకు .పోస్టర్ను అవి స్కరించడం జరిగిందని తెలియజేస్తూ. పాలిస్టర్ కూలి పెంచాలని ఏప్రిల్. 20.వ. తేదీన వస్త్రా పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఒకరోజు సమ్మె పాలిస్టర్ వస్త్రా ఉత్పత్తిదారుల సంఘం ముందు జరిగే దీక్షలో తంగళ్ళపల్లి.లోని పవర్ లూమ్స్ కార్మికుల వారి అనుబంధ సంఘాల కార్మికులు ఆ సాములు.అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని. యజమానుల. కార్మికులకు ఆసాములకు కూలి పెంచకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఇప్పటికి అగ్రిమెంట్ అయిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న యజమానులు కూలి. పేశీ చకుండా కార్మికులకు నష్టం కలిగిస్తున్నారని లేబర్ అధికారులు కూడా పట్టించుకోవడంలేదని. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన చాలిచాలని. వేతనాలతో కార్మికులు రెండు పూటలా సరైన భోజనం కూడా తినలేదని అటువంటి పరిస్థితి వచ్చిందని యజమానులు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఏప్రిల్ .20 .రోజున ఒక్కరోజు సమ్మె దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని. అలాగే యజమానులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తే నిరవధిక సమ్మెకు కూడా వెళ్లడానికి కార్మికులు అందరూ సిద్ధం కావాలని. దీక్ష రోజున కార్మికులు ఆసాములు సమక్షంలో భవిష్యత్తు కార్యక్రమం ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు .అన్నల్దాస్ గణేష్.పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ తంగళ్ళపల్లి అధ్యక్షుడు కుడి క్యాల.కనకయ్య. సామల నరసయ్య. అవధూత హరిదాస్. సామల విష్ణు. రామ్ నారాయణ. శ్రీశైలం. ప్రకాష్. రమేష్. అశోక్. తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జాతర ప్రచార వాల్ పోస్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేవెళ్ళ, నేటిధాత్రి:** ఈనెల 30న నిర్వహించతల పెట్టిన మహనీయుల జాతర కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్, ప్రచార రథంను శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహనీయుల మాసమని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మహనీయులు బసవేశ్వర, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను భావితరాలకు తెలిపేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ చైర్మన్ బురాన్ ప్రభాకర్, వైస్ చైర్మన్లు, రామస్వామి, మొకరం రాజు, బండి బాలకృష్ణ, నల్లోళ్ల శ్రీకాంత్, శివరాజ్, జానీ, ప్రభాకర్, ఆంజనేయులు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, మహనీయుల కమిటీ కోశాధికారి ఏర్పుల మల్లేష్, సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, నరేందర్, వివిధ సంఘాల సభ్యులు ఉన్నారు.

# సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్‌ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్

**నియోజకవర్గ అభివృద్ధి , ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం మంత్రి**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:**
తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాన్ గౌడ్‌మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారని . ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# కంప్యూటర్ విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు బైరెడ్డి భాను ప్రకాష్.



**చంద్రగిరి, నేటిధాత్రి:**
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కంప్యూటర్ విద్య ఆధారం కానున్నదని బైరెడ్డి భాను ప్రకాష్ చెప్పారు. మండలంలోని,దోర్నకంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. కంప్యూటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యం వినోథ్ కుమార్ అనే విద్యార్థికి ధాత బైరెడ్డి భాను ప్రకాష్ సొంత నిధులతో పర్సనల్ కంప్యూటర్ ను అందించారు. అదేవిధంగా అబాకస్ నందు ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల అధినేత హితేంద్రనాథ్ రెడ్డి సర్టిఫికెట్లు, పతకాలను ప్రధానం చేయడమైనది. పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న బైరెడ్డి భానుప్రకాష్ మరియు బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి ని పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ లలిత కుమారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారీ మేడం, భాస్కర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మినేని జగదీష్ ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీధర్ బాబు, రమేష్, శ్రీనివాసులు, రాజేంద్ర, జ్యోతి మరియు పాఠశాల విద్య కమిటీ చైర్మన్ హైమావతి, గ్రామ పెద్దలు లోకేష్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి మరియు మునిరాజా పాల్గొనడం జరిగింది..

# పి.ఎం. అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**జైపూర్, నేటిధాత్రి:**
పి.ఎం.--అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.శనివారం ప్రధానమంత్రి అజయ్ పథకంలో ఎంపికైన జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ లోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ లు,వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి,పిల్లలకు అందిస్తున్న గుడ్లు,పాలు, పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు.మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని,ప్రభుత్వ పథకాల అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు.గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకుని, అందరూ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి,నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణపై కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వెలిపించారు.అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద వేతన కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించారు.కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించి,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వాలిటీ కంట్రోల్ విభాగం నూతన కమిటీ ఎన్నిక

**ఫిట్ సెక్రటరీగా దార పోచయ్య... ఏఐటియుసి యూనియన్‌లో చేరిన శాంపిల్ మజ్దూర్ కార్మికులు..**



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
సింగరేణి క్వాలిటీ కంట్రోల్ విభాగంనూతన కమిటి ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఫిట్ సెక్రటరీగా ధారపోషం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గా కె కార్తీక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కొమురయ్య భవన్‌లో క్వాలిటీ విభాగంలో పనిచేస్తున్న శాంపిల్ మజ్దూర్ కార్మికులను ఏఐటియుసి యూనియన్‌లోకి కోరిమి రాజ్ కుమార్ కండువా కప్పి సాదరంగా యూనియన్ లోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో పిట్ సెక్రటరీగా ధార పోచయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా కె. కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే షిఫ్ట్ ఇన్‌చార్జిలుగా ఇ. శ్రీనివాస్,ఎస్. మధు, జి. శ్రీనివాస్,ఎం. రవికృష్ణ, ఎ. కుమార్ ఎన్నికయ్యారు.ఈ పిట్ కమిటీ సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి. సుధాకర్ రెడ్డి, జి. శ్రీనివాస్, ఎండి ఆసిఫ్ పాషా, ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇన్‌చార్జ్ నూకల చంద్రమౌళి ,జి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులు అడ్డుకున్న రైతులు.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలవల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో గ్రీన్ఫీల్డ్ హైవే నేషనల్ పనులను అడ్డుకున్న రైతులు, శనివారం రోజున పనులు జరుగుతున్న యంత్రాలను ఆపడం జరిగింది,ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పరిహారం చెల్లించే వరకు నేషనల్ హైవే పనులను చేయరాదని తమ ఆవేదన వ్యక్తం చేశారు,ఇంతవరకు ప్రభుత్వం నుండి పరిహారం అందలేదని పంటలు వేసుకున్నామని కనీసం 15 రోజులు ఆగాలని వేడుకున్న అధికారులు ఆపడం లేదని అన్నారు, ఇంతలో తాసిల్దార్ పోలీస్ సిబ్బంది రైతులను సమన్వయం చేసి పరిహారం వచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో నవాబు పేట గ్రామ రైతులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపిన...

**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ యూనియన్..**



**తిరుపతి, నేటిధాత్రి:**
ఇటీవల జరిగిన అక్రిడేషన్ కమిటీ మీటింగ్లో అర్హత కలిగిన జర్నలిస్ట్ లు అందరికి జిఓ ప్రకారం న్యాయం చేకూర్చిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ యూనియన్ రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు బూసి మునిబాబుతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హత కలిగిన జర్నలిస్ట్ లు అందరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బూసి మునిబాబు, రాష్ట్ర కార్యదర్శి యస్.దీనదయాళ్ గౌరవ అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభుదాస్, శివయ్యలు పాల్గొన్నారు...

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ,చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని,వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని,వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని,రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.



**జిల్లా అధికారులతో బడిబాట కార్యక్రమాలు.....** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని 102 ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో,వసతి గృహాలలో వంటగది,పారిశుధ్యం,మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని,స్కిల్ డెవలప్మెంట్,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి,గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రతి గిరిజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది... మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం, నేటిధాత్రి:** శనివారం కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామంలో మార్క్ ఫెడ్ కేసముద్రం పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాళ్లపూసపల్లి గ్రామంలో మార్క్ పే డ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఇక్కడే రైతుల కష్టాన్ని గుర్తించి రైతుల కోరిక మేర సొసైటీ ద్వారా ఈ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి మంత్రులు సహకారం అందించారని అన్నారు. పూసపల్లి చుట్టూ ఉన్న నాలుగు గ్రామాలకు విడతల వారీగా ఒక్కో గ్రామానికి ఒక్కరోజు కేటాయిస్తూ విక్రయించుకోవాలని అందరూ ఒకేసారి రాకూడదని ఇబ్బందులు పడకూడదని టోకెన్ తీసుకున్న వారు మాత్రమే మొక్కలు పూర్తిగా ఆరబెట్టుకొని సెంటర్కు తీసుకురావాలని రైతులను కోరారు. సొసైటీ వారు చెప్పినట్లుగా ఒక పదిమంది రైతులు ఒక సంఘముగా ఏర్పాటు చేసుకొని ఇక్కడ బాగోగులు చూసుకోవాలని సొసైటీ వారికి సాయ సహకారాలు అందించాలని అలాగే ప్రతి ఒక్క రైతు జొన్నలు పూర్తిగా ఎండిన తర్వాతే మార్కెట్కు తీసుకురావాలి అని సూచించారు.



**గిట్టుబాటు ధర:** మొక్కజొన్న చివరి గింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరూ ఆందోళన పడవద్దని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి....** మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయించే రైతులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని, విక్రయాలలో అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రైతులు కూడా ఎవరు ఆందోళన చెడ్డవద్దని పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని విడుదలవారీగా సొసైటీ వారు చూపించిన విధంగా మొక్కలు విక్రయించుకోవాలని అలాగే త్వరలో యాసంగి వడ్లు కోతలు మొదలవుతున్నందున త్వరలో అవి కూడా కొనుగోలు కేంద్రం ఇక్కడే ప్రారంభించాలి కనుక ఎవరు ఎలాంటి అపోహలకు పోకుండా నిదానంగా మొక్కల విక్రయించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ ను సందర్శించిన బి ఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు



**మహదేవపూర్, నేటిధాత్రి:** మహారాష్ట్ర ప్రభుత్వం, బిజెపి పార్టీ, యావత్తు ప్రపంచంలో మెచ్చుకున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును, లక్ష కోట్లు వృధా చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం బద్నామ్ చేసిందని మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్ష్యకట్టి మేడిగడ్డ బ్యారెజ్ను దోషిగా చూపించి మూడేళ్లుగా తెలంగాణ రాష్ట్ర రైతంగాన్ని అన్యాయం చేశారని, ఈ విషయం ఇప్పుడిప్పుడే సమాజానికి అర్థం అవుతోందని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, పుట్టమధు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు. ఆనాడు నల్గొండలో ఈనాడు జగిత్యాల సభలను ఫెయిల్ చేయాలని చూస్తున్నాడన్నారు. మేడిగడ్డ బ్యారేజీకి వచ్చి ఏం చేస్తడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల నుంచి మేడిగడ్డ ప్రాజెక్టును పట్టించుకోక తెలంగాణ ప్రజలు, రైతులను రేవంత్ రెడ్డి గోస పెట్టాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిర్మించారని, 140టీఎంసీల స్టోరేజ్ ప్రపంచడంలో ఎక్కడా లేదన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా కేసీఆర్ కాళేశ్వరం నిర్మించారన్నారు. రెండు పిల్లర్లకు ఇబ్బంది అయితే ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయిందని ప్రచారం చేశారని ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్బాబు ఎన్నో నీతులు చెప్తున్నాడని, మూడేళ్లుగా ఇక్కడ ఇసుక మాఫియా నడుస్తుంటే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యం మూలంగా పొలాలు ఎండిపోతున్నాయని, సకాలంలో ఎరువులు అందడం లేదని, రైతులకు బోనస్ , రైతుబంధు ఇవ్వడంలేదన్నారు. అయితే ఎస్సారెస్పీ, శ్రీరాంసాగర్లను కాంగ్రెస్ కట్టింది నిజమే కావచ్చు కానీ, ఆనాడు మహారాష్ట్రలో అక్రమంగా ప్రాజెక్టులు కట్టి శ్రీరాంసాగర్కు చుక్క నీళ్లు రాకుండా చేసిన సమయంలో తనతో పాటు సీఎం రేవంత్రెడ్డి ధర్నా చేసింది వాస్తవం కాదా అని అన్నారు. కావాలనే కక్ష్యకట్టి మేడిగడ్డ బ్యారేజ్ పై దుష్ప్రచారం చేశారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. పుష్కరాలు వస్తున్నాయనే బ్యారేజ్ పునరుద్ధరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉపయోగపడలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని పుట్ట మధు సవాలు చేశారు. ప్రాజెక్టుకు ఖర్చు ఎంతైందో 90 వేల కోట్లు ఎక్కడ నష్టం జరిగిందో చెప్పాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ 20వ పిల్లర్ చిన్నగా క్రాక్ ఇస్తే దానిని రాద్ధాంతం చేసి ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయిందని విష ప్రచారం చేశారన్నారు. ఒక బ్లాక్లో ఏడు పిల్లర్లు ఉంటే అందులో రెండు పిల్లర్లకు ఇబ్బంది ఏర్పడిందని, దానిని మరమ్మత్తులు చేస్తే బ్యారేజీ వినియోగంలోకి వస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ నుంచి కొండ పోచమ్మ పై వరకు కాళేశ్వరం ప్రాజెక్టులో బాగమేనని, 93వేల కోట్లు మొత్తం అక్కడ వరకు పెట్టిన ఖర్చుని ఎన్నిసార్లు చెప్పినా 90వేల కోట్లు ఒక్క మేడిగడ్డకే ఖర్చయిందని, అక్కడే కూలిపోయిందని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరం, పోతారం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేసి మంథనికి కాళేశ్వరం నీళ్లు అనుసంధానం చేయలేక పోయామన్నారు. అలాగే మత్స్య సంపదతో కూడా వేల కుటుంబాలకు జీవనోపాధి లభించిందన్నారుకాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన మాజీ మంత్రి డా, రాజయ్య, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, అరూరి రమేష్, దాసరి మనోహర్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డిలతో కలిసి ఆయన సందర్శించారు.

# సొంత స్థలంపై భూకబ్జాదారుల దౌర్జన్యం.. న్యాయం కోసం బాధితుల ఆవేదన.

మా సొంత స్థలం మీదే.. దౌర్జన్యంతో ఆక్రమిస్తున్న అక్రమార్కులు... దౌర్జన్యమే అస్త్రంగా.. సొంత స్థలానికి దక్కని రక్షణ.... బాధితులు వేముల శ్రీనివాస్...



**కోదాడ, నేటిధాత్రి:** సొంత స్థలం పై భూకబ్జాదారుల దౌర్జన్యం అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందినటువంటి నాయకులు బుర్ర పుల్లారెడ్డి,నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, స్టాలిన్, సుల్తాన్ లు వచ్చి దౌర్జన్యం చేయడం సహజం కాదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం కోదాడ పట్టణానికి చెందిన మెకానిక్ వేముల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్ లో గల సర్వేనెంబర్ 552 లోని 152 గజాల స్థలం 2008లో గఫూర్ మేస్త్రి వద్ద కొనుగోలు చేశామని స్థలం డాక్యుమెంట్లను చూపించారు. గత 50 ఏళ్లుగా లింకు డాక్యుమెంట్లుతో బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడం కూడా జరిగిందని ఇప్పటికీ అట్టి స్థలంపై రుణాలు కడుతూనే ఉన్నామని ఆయన పేర్కొన్నారు. తన స్థలం వెనకాల ఉన్న ఈ నాయకులు తమ ప్లాట్లకు మరింత ధర రావాలని దురుద్దేశంతో దారి పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి జెసిబిలను తెప్పించి తన స్థలంలో ఉన్న డబ్బాలను తొలగించారని వెల్లడించారు. కాగా తనకున్న ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తన స్థలం వద్దకు వచ్చేందుకు హక్కు లేదని ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ను విలేకరుల సమావేశంలో చూపించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కు సైతం ఇంజక్షన్ ఆర్డర్ ను అందజేశానన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు వద్దని మున్సిపాలిటీ అనుమతితో బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని శాశ్వత కట్టడాలు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో కబ్జాలు చేసిన వారే మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కబ్జాలకు ఒడిగడుతున్నారన్నారు. 25 వ వార్డు నాయకుడు సయ్యద్ బాబావేముల శ్రీనివాస్ సొంత స్థలంపై లకారానికి చెందిన బుర్ర పుల్లారెడ్డి,నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంట ఉండి కబ్జాలకు పాల్పడ్డారని మళ్ళీ వాళ్లే ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తిరిగి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం వేముల శ్రీనివాస్ కు మద్దతుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థలానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లు ఉన్న వారి స్వార్థం కోసం రెక్కల కష్టంపై బతికే శ్రీనివాస్ ను అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు ఆ స్థలం కావాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తే ఇస్తామని తెలిపారు. దౌర్జన్యాలకు ఒడిగడితే సహించేది లేదని బాధితులు హెచ్చరించారు.

# బెట్టింగ్ గేమ్లతో కుటుంబాలు ఆత్మహత్యలు



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** ఆన్ లైన్ బెట్టింగ్ తో అప్పుల బాధ తాళలేక కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ఈ సంఘటనలు, జరగకుండా ఉండాలంటే ఎలాంటి బెట్టింగ్లకు దూరంగా ఉండాలని కోరుతున్నారు. ఎంతోమంది ప్రాణాలు వీడుస్తున్నారు, కుటుంబాల కోసం ఇలాంటి,ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్లతో ఫ్యామిలీస్ రోడ్డున పడకుండా ఉండాలంటే, మీరు ఇలాంటివి ఆపేయాలి. యువతపై ప్రభావం ఎక్కువ 17 నుండి 30 వయసు గల యువత బెట్టింగ్ వ్యాసానికి ఎక్కువ అయిపోతున్నారు, ఇప్పుడు జరిగే ఐపీఎల్ సీజన్లలో, బెట్టింగ్ పెరిగే అవకాశం ఉంటాయి. కుటుంబం అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని హెచ్చరికలు చెబుతున్నాయి. అలాగే బెట్టింగ్ లకు దూరంగా ఉండటం మంచిది, అనుమానాస్పద యాప్లను నివారించడం ద్వారా ఆర్థిక భద్రతను కాపాడుకోవచ్చు. అలాగే మీ కుటుంబంతో సంతోషంగా ఉంటారు.

# భారతదేశంలో నిశ్శబ్దంగా విస్తరిస్తున్న లివర్ వ్యాధులు

ప్రతి 3 మందిలో ఒకరికి ప్రమాదం: వరల్డ్ లివర్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ నిపుణుల హెచ్చరిక




**పాటన్చేరు, నేటిధాత్రి:** వరల్డ్ లివర్ డే (ఏప్రిల్ 19) సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ దేశంలో వేగంగా పెరుగుతున్న లివర్ వ్యాధులపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలు వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. డా. సబ్బు సూర్య ప్రకాష్, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఉ హెపటాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్, మాట్లాడుతూ "ప్రస్తుతం భారతదేశంలో ప్రతి 3 మందిలో ఒకరికి ఫ్యాటీ లివర్ సమస్య ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది," అని తెలిపారు. ఆయన వివరించిన ప్రకారం, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (చీూఖీూణ) ప్రస్తుతం అత్యంత సాధారణ లివర్ వ్యాధిగా మారింది. అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, ఊబకాయం, మధుమేహం, మద్యం సేవించడం వంటి కారణాలు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అధిక ప్రమాద గుంపుల్లో ఈ వ్యాధి ప్రబలత 50 శాతం వరకు నమోదవుతోంది. "లివర్ వ్యాధులు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించవు. చాలా సందర్భాల్లో వ్యాధి తీవ్రమైన దశకు చేరుకున్న తర్వాత మాత్రమే గుర్తించబడుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఇది సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ లేదా లివర్ క్యాన్సర్కు దారితీసే ప్రమాదం ఉంది," అని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, 70 శాతం కంటే ఎక్కువ లివర్ వ్యాధులను నివారించడం సాధ్యమే అని పేర్కొంటూ, సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం, బరువు నియంత్రణలో ఉంచుకోవడం, మద్యం పూర్తిగా నివారించడం, అవసరం లేని మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా హెల్త్ చెకప్లు, లివర్ ఫంక్షన్ టెస్టులు చేయించుకోవడం అవసరమని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో లివర్ ట్రాన్స్ప్లాంట్ ప్రాణాలను రక్షించే మార్గంగా నిలుస్తుంది. అయితే, నివారణే ఉత్తమ చికిత్స," అని డా. సబ్బు సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ లివర్ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని మెడికవర్ హాస్పిటల్స్ విజ్ఞప్తి చేసింది.

# దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంఘీ ఎలేందర్ ఏకగ్రీవ ఎన్నిక



**వరంగల్, నేటిధాత్రి:** దళిత హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న దళిత హక్కుల పోరాట సమితిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సంఘీ ఎలేందర్ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక స్థాయి నుంచి తన రాజకీయ, సామాజిక ప్రయాణాన్ని ప్రారంభించిన ఎలేందర్, డివిజన్ స్థాయి నాయకునిగా ఎదిగి, ఖిలా వరంగల్ మండల అధ్యక్షునిగా, అనంతరం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా, కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన సేవా దృక్పథంతో రాష్ట్ర స్థాయికి చేరుకోవడం గర్వకారణంగా భావిస్తున్నారు. సంఘీ ఎలేందర్ ఎన్నికపై సంఘ సభ్యులు, దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో దళితుల హక్కుల కోసం మరింత బలమైన పోరాటం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎలేందర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ దళితుల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# ఆస్క్ పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సెంటర్ లో మెటీరియల్ పంపిణీ.



**కోదాడ, నేటిధాత్రి:** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం(ఆస్క్ )ఆధ్వర్యంలో ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, సివిల్ కానిస్టేబుల్ కుర్రి నాగరాజు పాల్గొని విద్యార్థులకు వారి చేతుల మీదుగా అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా, బిఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా ఈ కోచింగ్ సెంటర్ ని అందరి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మంచి అనుభవం విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, మాతంగి సురేష్,కనుకు శ్రీకాంత్, అన్నేపాక. మహేష్, ఎం భవ్యశ్రీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరస్ ప్లాంట్ లో ఘనంగా అగ్ని మాపక వారోత్సవాలు.




**కోదాడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని నల్లబండగూడెం లో గల పోరస్ ఫ్యాక్టరీ నందు 2026 అగ్ని భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహనా పెంచుకోవాలని, అలాగే ప్లాంట్ సెక్యూరిటీ బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. ఫోరస్ ఫ్యాక్టరీ వారు అగ్ని నివారణ మరియు నియంత్రణ చర్యల్లో కేవలం ప్లాంట్ కు మాత్రమే కాకుండా సమీప గ్రామాల్లో కూడా ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే స్పందించి అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. అనంతరం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారికి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజ్మెంట్, కార్మికులు, ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, శివ, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ధాత్రి

ఆదివారం

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%శా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%శా% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!

ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.



విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థ్రైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# బీఆర్ఎస్ ఎప్పుడూ తెలంగాణ గుండె చప్పుడే!

## కరోనా కాలంలో ప్రజల్లో ఉన్నది బీఆర్ఎస్ నేతలే!





పూర్తి కథనం 12వ పేజీలో

# వన్ అండ్ ఓన్లీ బ్రేవ్ లీడర్ కేటీఆర్




- అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ ప్రజల్లో లేరనేవారు అవివేకులు.
- కేటీఆర్ ప్రజల్లో లేడనేవారు ఆ సమయంలో ఎవ్వరు లేరు!

- రాజకీయాల కోసం మానవత్వం మర్చిపోవద్దు.
- అబద్దాలు ప్రచారం చేసి అబాసు పాలుకావొద్దు!

## కరోనా కష్ట కాలాన్ని మించిన ఉప ద్రవం మరొకటి లేదు.

- బీఆర్ఎస్ ఎప్పుడూ తెలంగాణ గుండె చప్పుడే!
- కరోనా కాలంలో ప్రజల్లో వున్నది బీఆర్ఎస్ నేతలే!
- రెడ్ జోన్ లో తిరుగుతూ ప్రజలకు ధైర్యం చెప్పింది కేటీఆర్.
- ప్రాణాలను కూడా లెక్క చేయని నాయకుడు కేటీఆర్.
- కరోనా తర్వాత వరదలొస్తే ఆదుకున్నది బీఆర్ఎస్.
- అటు కరోనా భయం, ఇటు వరద కష్టంలో కలియ తిరిగింది కేటీఆర్.
- ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసింది బీఆర్ఎస్ నాయకులే.
- ఆ సమయం లో ఏ ఇతర పార్టీ నాయకులు బైటకు రాలేదు రూపాయి పేదలకు సాయం చేయలేదు.
- కోట్ల రూపాయలు ఖర్చు చేసి సాయం చేసింది బీఆర్ఎస్ నాయకులే.
- చరిత్రను ఎవ్వరూ మార్చలేరు..ప్రజలను ఏమార్చలేరు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

పదేళ్లు పార్టీ అధికారంలో వున్నప్పుడు కేటిఆర్, ప్రజల్లో లేడన్న కవిత వ్యాఖ్యలు అమానవీయమైవి. అసందర్భమైనవి. అర్ధం లేనివి. ఒక వ్యక్తి గురించి మరో వ్యక్తి మాట్లాడే ముందు ఆవేశంతో మాట్లాడుతున్నామా? ఆలోచనతో మాట్లాడుతున్నామా? అని చూసుకొని మాట్లాడితే ఆ వ్యక్తులకు విలువ గౌరవం పెరుగుతాయి. నాలుక వున్న ఆహారం జీర్ణం చేసుకోవడానికే కాదు, అవతలి వారికి జీర్ణమయ్యే మాటలు మాట్లాడాలని పెద్దలు ఎప్పుడో చెప్పారు. రాజకీయాల్లో కొన్ని సార్లు కావాలని అవతలి వ్యక్తిని ఇష్టం లేకున్నా శంకించే విధానం కనిపిస్తుంది. అది కూడా ఒక దశ వరకు మాత్రమే వుంటుంది. ఇటీవల మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెడిడెంటు గురించి మాట్లాడుతూ అధికారంలో వున్నంత కాలం ప్రజల్లో లేరు. అధికారం పోయిన తర్వాత కేటిఆర్ ప్రజల్లోకి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది నిజంగా సరైన విమర్శ కాదు. కేటిఆర్ తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ఇప్పటి వరకు జనంలోలేకుండా ఏ ఒక్క రోజు లేరు. అదికారం వున్నప్పుడైనా, తెలంగాణ ఉద్యమం చేసినప్పుడైనా, ఇప్పుడైనా ప్రజలకు దూరంగా కేటిఆర్ వున్నాడనడం సమంజసం కాదు. తెలంగాణ రాష్ట్రంలో, రాజకీయాల్లో కేసిఆర్ సైన్యమంతా ప్రజల్లో వున్నవారే. వుంటున్న వాళ్లే. అగ్ర నాయకులతోపాటు, నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో వున్నవాళ్లే. అలాంటి పార్టీ నాయకుడు ప్రజల్లో లేరని చెప్పడం హాస్యాస్పదం. కేటిఆర్ ప్రజల్లో వున్నారా? లేదా? అని చెప్పడానికి కరోనా సమయం ఒక్కటి చాలు. ఆ సమయంలో కేటిఆర్



ఎంతటి ధైర్యసాహసాలు చేశారో కవితకు తెలియంది కాదు. ఆయన గుండె ధైర్యాన్ని ఆనాడు మెచ్చుకోని తెలంగాణ వాళ్లు లేరు. ఇంకా తెలంగాణ ప్రజలు ఆ సమయంలో బిఆర్ఎస్ నాయకులు చేసిన మేలును ప్రజలు ఎప్పుడూ మర్చిపోరు. ఆ రెండేళ్ల కాలంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు చేసిన సేవ చరిత్రలో ఎవరో చెరిపేస్తే పోదు. అగ్రనేతలు కేటిఆర్, హరీష్‌రావు, జోగినపల్లి సంతోష్‌రావులతోపాటు ఆనాడు అగ్ర నేతలుగా వున్న వాళ్లంతా ప్రజల్లో వున్నారు. ప్రజల బాగోగులు చూసుకున్నారు. ప్రపంచమంతా తలుపులు మూసుకొని వుంటే తెలంగాణలో ఒక్క బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాత్రమే రోడ్ల మీద వున్నారు. వృత్తిపరంగా ముందు వరుసలో వుండే పోలీసుల శాఖ, వైద్యశాఖ, మున్సిపల్ శాఖల ఉద్యోగులంతా ప్రజలకు చేరువలో వున్నారు. ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా చూసుకున్నారు. ఏ ఒక్కరు ఆకలితో అలమటించకుండా చూసుకున్నారు. వారికి వైద్యసేవలందించారు. కరోనా మహమ్మారికి ఆనాడు బిఆర్ఎస్ నాయకులు భయపడలేదు. కరోనాను పారద్రోలే ధైర్యం చేశారు. మున్సిపల్ మంత్రిగా కేటిఆర్ చూపిన ధైర్యం అంతా ఇంతా కాదు. ఏకంగా రెడ్ జోన్ ఏరియాల్లో కూడా తిరుగుతూ, ప్రజలకు భరోసా కల్పించారు. కేసిఆర్ వున్నారు. మీరు అధైర్య పడొద్దు. ప్యానిక్ కాకండి. ప్రభుత్వం అందర్ని అన్ని విధాల ఆదుకుంటామని కేటిఆర్ హైదరాబాద్ నగరం కలియ తిరిగుతూ చెప్పారు. ఎక్కడో దాక్కొని మీడియా ముఖంగా చెప్పిన మాటలు కాదు. కరోనా అనే పేరు వింటేనే గజగజ వణికిన ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం. బిఆర్ఎస్ క్యాడర్ అంతా బ్రేవ్ లీడర్స్ అని ప్రపంచమే మెచ్చుకున్నది. మామూలు సమయాల్లో ఏ నాయకుడైనా జనంలోకి వస్తారు. కాని ప్రాణాలకు ప్రమాదమని తెలిసినా ప్రజల్లోకి వచ్చి, సేవలు చేసిన నాయకులు బిఆర్ఎస్ నాయకులు. అందులో ముందు వరుసలోవున్న నాయకుడు కేటిఆర్. నాయకుడే అభద్రతా భావంతో వుంటే, నాయకులు కూడా ధైర్యం కోల్పోతారని ఆదర్శంగా నిలిచిన నాయకుడు కేటిఆర్. దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎక్కడా అలా ప్రజలకు భరోసా కల్పించిన నాయకులు లేరు. కేవలం తెలంగాణలో అప్పటి పాలకపక్షం నాయకులు మాత్రమే ఆ దైర్యంచూపారు. ఆ సమయంలో దేశంలోని అనేక ప్రాంతాలనుంచి, ఆఖరుకు డిల్లీ నుంచి కూడా కరోనా వైద్యం కోసం ఎంతోమంది హైదరాబాద్ వచ్చారు. హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం అందుతున్నందన్న నమ్మకంతో వచ్చారు. డిల్లీ లాంటి రాష్ట్రాలలో ఆక్సీజన్ సిలిండర్లు కూడా అందకుండా చనిపోయిన వారు ఎంతో మంది వున్నారు. అలాంటిది తెలంగాణలో అలాంటి పరిస్ధితి ఉత్పన్నం కాకుండా చూసుకున్న పాలకులు బిఆర్ఎస్ నాయకులు కాదా? ఆఘ మేఘాల మీద కరోనా వైద్యం కోసం టిమ్స్‌ను ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలు అందించించింది కేసిఆర్ కాదా? కేటిఆర్‌దగ్గరుండి ఆ పనులన్నీ నిద్రాహారాలు మాని పర్యవేక్షించలేదా? ఆ సమయంలో కవిత ఎక్కడున్నారు? అని తెలంగాణ వాదులు ప్రశ్నిస్తే ఆమె ఏం సమాదానం చెబుతారు? ప్రజలు కష్ట కాలంలో వున్నప్పుడు జనం చెంత వున్న నాయకులే అసలైన నాయకులు. కేవలం రాజకీయాల కోసం, పదవుల కోసం, ఎన్నికల్లో గెలుపుకోసమే ప్రజల్లో వుండే వాళ్లు స్వార్ధపరులు. కాని ఎన్నికలు లేకున్నా, పదవులున్నా, లేకున్నా ప్రజల్లో వుండే నాయకులు కేటిఆర్ హరీష్‌రావులు అని తెలంగాణ జనమే ఏనాడో గుర్తించింది. వాళ్లకు ఇప్పుడు కొత్తగా ఎవరి గుర్తింపు అవసరం లేదు. ఓ వైపు కరోనా కాలం, మరో వైపు హైదరాబాద్‌లో అకాల వర్షంతో రాత్రికి రాత్రి అతలా కుతలమైంది. కాలనీలన్నీ నీటిలో మునిగిపోయాయి. ఆ సమయంలో అప్పటికప్పుడు బోరున వానలో కూడా నగరంలో పర్యటించిన నాయకుడు కేటిఆర్. బిఆర్ఎస్ నాయకులు. రాత్రి వేళల్లో నీళ్లలో, బురద నీళ్లలో కాలనీల్లో తిరుగుతూ ప్రజలకు భరోసా కల్పించిన నాయకుడు కేటిఆర్. ఇది జనం మర్చిపోలేదు. కాని కవితకు మర్చిపోయినట్లున్నారు. అలా నగర ప్రజలు అల్లాడుతుంటే ప్రతి ఇంటికి పది వేల రూపాయలు ఇచ్చిన ఆదుకున్న పాలకుడు కేసిఆర్. ఇంతకన్నా ఏ పాలకులు ప్రజలకు మేలు చేసినట్లు చరిత్రలో లేదు. అలా ప్రజలను అడుగడుగునా అటు ప్రభుత్వ పరంగా, ఇటు పార్టీ పరంగా ఆదుకున్న నాయకులు ఎవరైనా వున్నారా? అంటే అది బిఆర్ఎస్ నాయకులు మాత్రమే. తొలి కరోనా కేసు నమోదైన సందర్భంలో కర్నాటక నుంచి వచ్చిన కరోనా వ్యాధి గ్రస్తుడిని ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది. ఆ సమయంలో తొలి కేసును కూడా ఒక మంత్రిగా వెళ్లి పరారమర్శించింది ఆనాటి వైద్య శాఖ మంత్రి, అప్పటి బిఆర్ఎస్ నాయకులు ఈటెల రాజేందర్. అలా ప్రభుత్వం తరుపున మంత్రులు, పార్టీ తరుపున ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర జిల్లా నాయకులు మొత్తం తెలంగాణకు సేవ చేశారు. కరోనా కాలం నుంచి ప్రజలను గట్టెక్కించారు. ఆదిలా బాద్ నుంచి మొదలు ఖమ్మం వరకు, ఇటు పాలమూరు జిల్లా వరకు తెలంగాణ మొత్తం ప్రజలను ఆదుకున్నది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. ఖమ్మం జిల్లాలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చేసిన సాయం కొన్ని కోట్లు. రెండు సంవత్సరాలు ప్రజలను పీడించిన కరోనా కాలంలో ప్రజలను ఆయన ఖమ్మంలో ఎంతో ఆదుకున్నారు. తాతా మధు కూడా ఎంతో సేవ చేశారు. వరంగల్ జిల్లాలో అప్పటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రలైన దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, వినయ్ భాస్కర్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా దర్మారెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, మధుసూదనా చారి, రాజయ్య, పల్లా రాజేశ్వరరెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మాలోతు కవిత, నాగుర్ల వెంకన్న, నల్లగొండ జిల్లాలో మాజీ మంత్రి జగదీశ్వరెడ్డి, గొంగిడి సునీత, కర్నె ప్రభాకర్, హైదరాబాద్ లో మంత్రి కేటిఆర్‌తోపాటు మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావ్ గౌడ్, బొంతు రామ్మెహన్ , మన్నె గోవర్ధన్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, నిజామాబాద్ జీవన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, మహబూబ్ నగర్ శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, బాలమల్లు, మర్రి జనార్ధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుబాష్‌రెడ్డి, కరీంనగర్ నుంచి గంగుల కమలాకర్, వినోద్ కుమార్, రసమయ్ బాలకిషన్, కొప్పుల ఈశ్వర్, బాల్క సుమన్, పాడి కౌషిక్ రెడ్డి, నడిపల్లి దివాకర్, ఆదిలాబాద్‌లో జోగు రామన్న, మెదక్ పద్మాదేవేందర్‌రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి , రామగుండం మాజీ ఎమెల్యే కోరుకంటి చందర్, రాజ్యసభ సభ్యుడు హెటిరో పార్ధసారధి రెడ్డి, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్, నాయకుడు తిమ్మయ్య గారి సుభాష్‌రెడ్డి, పుట్టా మధు, ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్, మాధవరం కృష్ణారావు లాంటి వారితోపాటు కొన్ని లక్షల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు సేవల్లో పాలు పంచుకున్నారు. ఇందులో కవిత ఎక్కవున్నారు? అని ఏ ఒక్కరైనా ప్రశ్నిస్తే సమాధానం ఎవరు చెబుతారు?

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999